విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 14, ఫిబ్రవరి 2023

సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపులు ఎక్కడ..?

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : కరవుతో అల్లాడిపోతున్న రాయలసీమ, ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్లో నిధులు ఇవ్వకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరితో ముందుకు వెళ్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ ఆరోపించారు.నీటి పారుదల ప్రాజెక్టుల సందర్శన కోసం సీపీఐ రాష్ట్ర ప్రతినిధి బృందం సోమవారం కర్ణాటక, అనంతపురం జిల్లాలో పర్యటించింది.ఈ ప్రతినిధి బృందంలో రామకృష్ణతో పాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, రామచంద్రయ్య, అజయ్ కుమార్, ఈశ్వరయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు,గిడ్డయ్య, శేఖర్, లెనిన్,అనంతపురం, పుట్టపర్తి జిల్లా కార్యదర్శులు జాఫర్, వేమయ్యయాదవ్, సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, కాటమయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రాజారెడ్డి, కేశవరెడ్డి, నారాయణస్వామి, రామకృష్ణ, రమణయ్య, లింగమయ్య, రాజేష్, అనంతపురంనగర కార్యదర్శి శ్రీరాములు నాగరాజు, కళ్యాణదుర్గం నియోజకవర్గం కార్యదర్శి గోపాల్, పట్టణ కార్యదర్శి ఓంకార్, మండల కార్యదర్శి ఆంజనేయులు, నాగరాజునాయక్, వెంకటేశులు, హనుమంతు, పాల్గొన్నారు. కళ్యాణదుర్గం పరిసర ప్రాంతంలో హంద్రీనీవ కాలువ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో అక్కడ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ తమ పర్యటనలో భాగంగా తుంగభద్ర డ్యాం నుండి హెచ్ ఎల్ సి కాల్వ పరిశీలించి జీటిపల్లి ప్రాజెక్టుకు వచ్చామని చెప్పారు. హంద్రీనీవా కాలువ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114చెరువులకు, రాయదుర్గం లోని బిటిపి డ్యాంకు కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణ జాలాలు తీసుకెళ్లే ప్రధాన కాలువ పనులు ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు.గడిచిన నాలుగేళ్ల కిందట అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో కూడా ఎలాంటి సాగునీటి ప్రాజెక్టులు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కర్ణాటకలో భారతీయ జనతా పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని తుంగభద్రపై భాగంలో అప్పర్ భద్ర నిర్మాణం తలపెట్టారని ఇందులో కేంద్ర బడ్జెట్లో 5400కోట్లు నిధులు కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ఉన్నప్పటికీ నామమాత్రపు బడ్జెట్ కేటాయింపులు చేసి ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఈ నెల 24వరకు రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లోని సాగునీటి ప్రాజెక్టుల సందర్శన చేసి నివేదిక తయారు చేస్తామని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి షేకావత్‌ను కలుస్తామని రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతామని రామకృష్ణ వెల్లడించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో జలయజ్ఞం పేరుతో రాయలసీమకు కొంత న్యాయం చేశారని, ఆయన ఫోటో పెట్టుకుని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పూర్తిస్థాయిలో విఫలమయ్యారని మండిపడ్డారు. అనంతపురం, కర్నూలు, కడప చిత్తూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరితో ముందుకు వెళుతున్నారని భవిష్యత్తులో రైతులు తిరగబడి అధికారం నుంచి గద్దె దింపే రోజులు దగ్గరే ఉన్నాయని గుర్తు చేశారు. మంగళవారం కర్నూలు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల సందర్శన చేపడతామని నాయకులు తెలిపారు.

ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అనంతపురం నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని నారాయణ జూనియర్ కళాశాలకు వత్తాసుగా పనిచేస్తున్న ఆర్ఐఓ సురేష్ బాబును సస్పెండ్ చేయాలని ఇంటర్మీడియట్ ఆర్జెడి రవికి విద్యార్థిసంఘాలు వినతిపత్రం అందజేశారు. అనంతపురంలో పర్యటన వచ్చిన సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏపీఎస్ఎఫ్ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్యఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వరమేష్ ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృధ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవలు మాట్లాడుతూ అనంతపురం నగరంలో నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న భవ్య శ్రీ అనే విద్యార్థిని కళాశాల ఫీజుల వేధింపుతో నారాయణ కళాశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం అమ్మాయి బెంగళూరులో మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. నారాయణ జూనియర్ కళాశాల యాజమాన్యం ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తూ భవ్య శ్రీ అనే అమ్మాయి 12800 ఫీజు పెండింగ్లో ఉన్నదని ఫీజు కడితేనే రికార్డులు ఇస్తాం పరీక్షలు రాపిస్తామని లేదంటే పరీక్షలు రాపీయమని విద్యార్థికి చెప్పడంతో విద్యార్థి మనస్థాపానికి గురై ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడం జరిగిందిన్నారు. ఈ ఆత్మహత్యా ప్రయత్నానికి ఫీజుల ఒత్తిడే కారణమని తెలిపారు. జిల్లా ఆర్ఐఓ ఇప్పటివరకు నారాయణ కళాశాల పైన ఏమాత్రం చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కు లేఖ రాశాము ఆ లేఖ వచ్చేవరకు మేము చర్యలు తీసుకోవడానికి లేదని ఆర్ఓ చెప్పడాన్ని తప్పుపట్టారు.నారాయణ కళాశాల యాజమాన్యం ఇస్తున్న మామూళ్ల మత్తులో మునిగితేలుతున్న ఆర్ఐఓ సురేష్ బాబును తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. భవ్య శ్రీ నన్ను నారాయణ కళాశాల యాజమాన్యం ఫీజుల కోసం వేధిస్తుండడంతో ఇలా చేసుకున్నానని వీడియో రూపంలో తెలిపిన కూడా ఇంతవరకు ఎందుకు నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు తక్షణమే నారాయణ కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య,నరసింహ యాదవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి సూర్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోనే అభివృద్ధి చెందుతారు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాజ్ ఫౌండేషన్ వారిచే పాఠశాల నందు 9వ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సులను అమెరికా నుండి విచేసిన ఫౌండేషన్ చైర్మన్ కేశవరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ జరిగినది.గోపాల్ నాయుడు, దామోదర్, శ్రీనివాసులు,పుల్లయ్య, ప్రకాష్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ముఖ్య అతిథి మాట్లా డుతూ విద్యార్థులందరూ ఏకాగ్రతతో చదువుకొని మంచి అభివృద్ధి లోనికి రావాలని కోరారు.

హై మాక్స్ లైట్ల ఏర్పాటు పనుల పరిశీలన

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న హైమాక్స్ లైట్ల నిర్మాణం పనులను సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుల పరిశీలించారు. పట్టణంలోని స్థానిక కవిత హోటల్ సర్కిల్, బైపాస్, కనేకల్ క్రాస్, గుంతకల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో రూ.10 లక్షల పంచాయతీ నిధులతో ఏర్పాటు చేస్తున్న ఈ పనులను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఈనెల తొమ్మిదవ తేదీన ప్రారంభించారు. వైస్సార్ సర్కిల్ వద్ద బెడ్డింగ్ పిల్లర్ నిర్మాణం పనులను పరిశీలించిన వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, శర్మస్ తదితరులు మాట్లాడుతూ 15 రోజుల్లో వీటి ఏర్పాటు పూర్తి చేస్తామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పంచాయతీ పాలకవర్గ సహకారంతో మరిన్ని పనులు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర -గుంతకల్లు : పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు.డోన్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది పులి దామోదర్పై దాడిపట్ల నిరసన తెలియజేస్తూ విధులను బహిష్కరిం చామన్నారు. గుంతకల్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు యూనిస్,సి.గోపాలకృష్ణ, సీనియర్ న్యాయవాదులు బి.ఎస్ కృష్ణారెడ్డి,ఆర్.బడేసాబ్, రజాక్ వలి,ఎం.చెన్నకేశవులు,తలారి సురేష్ జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

రైల్ ట్రాక్ పై గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర - గుంతకల్లు : రైల్వే స్టేషన్ సమీపంలోని గుళపాళ్యం మీదగా వెళ్ళు రైల్వే బ్రిడ్జి వద్ద రైల్ ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడినట్లు జి.ఆర్. పి.పోలీసులు తెలిపారు. రైలు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ గుర్తు తెలియని వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే జీఆర్పి సీఐ 9440627667 ఎస్సై 9866144 616లకు తెలియజేయాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి టిడిపి నాయకుడు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోని పాత గుంతకల్లు ఐదవ వార్డ్‌లో గుట్ట వీధిలో నివసిస్తున్న పందికుంట రామలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.సోమవారం ఆమె కుటుంబానికి టిడిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు టీ.కేశప్ప పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.రామలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు టి.సురేంద్ర,సుధాకర్ ,బాబు, చిన్ని,రామాంజనేయులు,కార్తీక్‌తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చిన్నపిల్లల గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు/ ఆసుపత్రి పుట్టిన పిల్లల నుండి 18 సంవత్సరముల పిల్లలకి ఉచితముగా పుట్టుకతో వచ్చు గుండె జబ్బుల నిర్ధారణ 14-02-2023 మంగళవారం డి.ఇ.ఐ.సి (డిస్ట్రిక్ట్ క్యాండీ సింటర్వెన్షన్ సెంటర్) ఒ. పి. ఒ నెంబర్ : 99 నందు ఉ:9:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరుగును. చిన్న పిల్లల వైద్య విభాగము, డి.ఇ.ఐ.సి మరియు కిమ్స్ - సవీరా వారి ఆధ్వర్యంలో డా.లింగస్వనీ చిన్నపిల్లల గుండె వైద్య నిపుణులు, 2డి ఈ కో , ఈసీజీ , ద్వారా పిల్లలను పరీక్షించి గుండె సమస్యలు వున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స చేయబడును. సర్జరీ అవసరమైన పిల్లలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితముగా నిర్వహించబడుతుందన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిని అత్యధిక మెజార్టితో గెలిపించండి

విశాలాంధ్ర - రాయదుర్గం : రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని మాజీమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. జగన్మో హన్‌రెడ్డి అరాచక పాలనపై అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. చదువుకున్న వాళ్లేవరూ వైసీపీకి ఓటు వేసే ప్రసక్తే ఉండదన్నారు. ఇలాంటి తరుణంలో పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి గెలవడానికి అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. నాలుగేళ్ల పాలనలో పరిశ్రమల ఏర్పాటులో,సాగునీటి ప్రాజెక్టు లను నిర్మించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో విద్య వ్యవస్థను కూడా జగన్‌రెడ్డి అధోగతి పాలు చేశాడన్నారు. జగన్ పాద యాత్రలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని,ప్రతి ఏటా జాబ్ క్యాలెండరు విడుదల ఒట్టి భ్రమగా మిగిలిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ జిల్లాలో కీయా, సేల్ కాన్ వంటి పరిశ్రమలతో వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారని గుర్తుచేశారు. కర్ణాటక ప్రభుత్వం ఎగువభద్ర ప్రాజెక్టు పనులు చేపడితే, రాయలసీమకు భవిష్యత్తులో జలగండం తప్పదని కాలవ ఆందో ళన చెందారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరానికి కేంద్ర నిధులు రాబట్టడంలో జగన్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని విమర్శిం చారు. ఎగువభద్రకు ఇటీవల కేంద్ర బడ్జెట్లో రూ.5300కోట్లు కేటాయిం చడం వైసీపీ ఎంపీలఅసమర్థతకు నిదర్శన మన్నారు. ఎగువ భద్ర ప్రాజెక్టుపై జగన్ సర్కారు ఎందుకు నోరెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. రాయలసీమలో తెలుగుదేశం ప్రభుత్వంలో పనులు జరిగిన సాగునీటి ప్రాజెక్టులను జగన్ రెడ్డి ఎందుకు ముందుకు తీసుకుపోవడం లేదని ఆయన నిలదీశారు. చంద్రబాబు ప్రభుత్వం అప్పట్లో రాయలసీమ నీటి ప్రాజెక్టులకు పదివేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో సాగు నీటి ప్రాజెక్టుల కోసం అందులో పాతిక శాతం కూడా ఖర్చు పెట్టలేదని కాలవ మండిపడ్డారు. ఎగువ భద్ర ప్రాజెక్టు పనులను తక్షణమే ఆపకపోతే రాయలసీమ జిల్లాల్లోని రైతులను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు,హనుమంతరెడ్డి, గిరిమల్లప్ప, లాలేప్ప, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్ కుమారి, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాటా వెంకటేశులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, కాదలూరు మోహన్ రెడ్డి, కేపి దొడ్డి నాగరాజు, ఆనంద్ రాజు, జిల్లా కార్యదర్శులు బండి చిన్న, బోజరాజ్, క్లస్టర్ ఇంఛార్జీ ఇనాయత్, బంగి శంకర్, జీలాన్, వన్నా రెడ్డి, పాల్గొన్నారు.

సీపీఐ, టిడిపి కలిస్తేనే అధికారంలోకి వస్తుంది

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలంటే తెలుగుదేశం పార్టీ జెండా పసుపు జెండా సిపిఐ పార్టీ ఎరుపు జెండా రెండు కలిస్తేనే అధికారంలోకి తెలుగుదేశం పార్టీ వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మండల తెలుగుదేశం నాయకులతో కలిసి ముచ్చటిస్తూ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో సిపిఐ బృందం హెచ్ఎల్సీ కాలువను పరిశీలించేందుకు వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. హెచ్.ఎల్.సి కాలువను పరిశీలించేందుకు వచ్చిన రామకృష్ణను తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాలో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు ఎరుపు పుష్పగుచ్ఛం, పసుపు పుష్పగుచ్ఛం అందించడంతో ఎరుపు, పసుపు రెండు పుష్పగుచ్ఛం మాదిరిగా రెండు పార్టీలు రాష్ట్రంలో కలిస్తే మళ్లీ అధికారంలోకి తెలుగుదేశంపార్టీవస్తుందని, తెలుగుదేశంపార్టీ నాయకులతో నవ్వుకుంటూ ముచ్చటించారు. రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది అనడంతో మండల తెలుగుదేశం నాయకుల ఆనందం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, నియోజకవర్గ తెలుగురైతుఅధ్యక్షులుఎర్రగుంట్ల వెంకటేశులు, కొత్తపల్లి మహేంద్ర, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దర్గా హొన్నూర్ కేసప్ప, ఉద్దేహాల్ సంగప్ప, మాజీ సర్పంచ్ నాగరాజు స్వామి, నవీన్, మల్లీడు శ్రీనివాసులు, సైకిల్ షాప్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబరు పదవికి రాజీనామా

విశాలాంధ్ర - రాప్తాడు : గత పంచాయతీ ఎన్నికలలో వార్డు మెంబరుగా గెలుపొందిన మహిళ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. వివరాలు...రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లికి చెందిన పి.చంద్రకళ అధి కార వైసీపీ మద్దతుతో ఒకటవ వార్డు మెంబరుగా గెలుపొందిన పి.చంద్రకళ మాట్లాడుతూ ఒకటవ వార్డులో పంచాయతీ వార్డు సభ్యురాలిగా గెలుపొందానని.. రెండేళ్లపాటు ప్రభుత్వం తనకు అప్పగించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించానన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నానన్నారు. తన రాజీనామాను ఆమోదించాలని ఎంపీడీఓ సాల్మన్, ఈఓఆర్డీ ఎస్.మాధవికి సంబంధిత రాతపూర్వక లేఖను అందజేశారు.

కమ్యూనిస్టులకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంఎల్సి డాక్టర్ గయానంద్ మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు, టీచర్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి అనేకమైన హామీలు ఇచ్చారు ప్రధానంగా మన ప్రాంతంలో నిరుద్యోగ ఉద్యోగ, కార్మిక సమస్యల పైన శాసనమండలలో ప్రజా గళం వినిపిస్తామని చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ఇప్పటివరకు కనిపించని పరిస్థితి ఉందన్నారు.డాక్టర్ పోతుల నాగరాజు తన ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తినే వదిలేసుకుని మన ప్రాంతంలో అనేక సమస్యలు నడుమ నలిగిపోతున్న నిరుద్యోగ, ఉద్యోగ,కార్మిక,విద్యార్థి సమస్యల పైన నిరంతరం రాజీలేని పోరాటలు చేస్తున్న వ్యక్తిని శాసనమండలికి పంపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఎస్ ఎస్ జి ఎస్ డిగ్రీ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ ఆర్ కె నాయుడు, బి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు,కసాపురం రమేష్,సాకే నాగరాజు, జగ్గలి రమేష్, తిమ్మప్ప,రాము నాయక్ ,చరణ్ ,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో తహసిల్దార్‌ని నియమించండి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఆత్మకూరు మండలంలో తహసిల్దారు, లేక ప్రజలుచాలా ఇబ్బందులు పడుతున్నారు. తహసిల్దార్ నాగభూషణ సెలవు మీద రెండు నెలలు అనారోగ్యంతో సెలవు పెట్టడంతో తాహసిల్దార్ నియమించాలని సిపిఐ మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ సోమవారం డిప్యూటీ తాహసిల్దార్ వరప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ...ఆత్మకూరు మండలంలో పని చేస్తున్నటువంటి తహసిల్దార్ రెండునెలలుగాఅనారోగ్యంతో సెలవుపై వెళ్లడం జరిగిందన్నారు. ఇంతవరకు ఏ తహసిల్దారు రాకపోవడంతో ప్రజలకు ఏపని చేయించుకోవాలనుకున్న తహసిల్దార్ లేదు అంటున్నారు. వెంటనే ఆత్మకూరు మండలానికి తహసిల్దార్ నియమించాలని కోరడం జరిగిందన్నారు. సీపీఐ ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి బండారు శివ,గోపాల్ నాయక్ రమేష్,శీన తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు శాపంగా మారింది

విశాలాంధ్ర - శెట్టూరు : విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల రైతులకు శాపంగా మారిందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మహదేవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలో చెర్లోపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తూరు, మాలేపల్లి, బోదుపల్లి, కంబాలపల్లి, లక్ష్మంపల్లి, గ్రామాలకు చెందిన రైతులు చెర్లోపల్లి సబ్ స్టేషన్ ముట్టడించి రోడ్డుపైన ఆందోళన చేపట్టారు. రైతులకు మద్దతుగా భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, సీపీఐ నాయకులు మాట్లాడుతూ మోటార్లకు త్రీ పేస్ కరెంటు సప్లై చేయడంలో విద్యుత్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది అన్నారు. అప్పులు తెచ్చుకునే పంటలు వండిస్తేతీరా పంట వచ్చే సమయానికి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యన్న సమయపాలన లేకుండా విద్యుత్ రావడంతో ఎండిపోతున్నావని వారు ఆందోళన చెందారు. పంటలు ఎండి పోతున్న పట్టించుకునే నాథుడు లేదని రైతుల ఆవేదన చెందారు. వేసవి కాలం రాకుండా ముందే ఇలా విద్యుత్ కోతలతో రైతులకు కన్నీరు మిగిల్చారు అన్నారు. సమయానికి కరెంటు రాకపోవడం వల్ల రైతుల వంటలు పూర్తిగా ఎండి పోతున్నాయి. ఆందోళన కార్యక్రమం విషయం తెలుసుకున్న ఎస్సై యువరాజు అక్కడ చేరుకొని రైతులు నచ్చ చెప్పడం ప్రయత్నం చేయగా కానీ రైతులు మాత్రం సంబంధించిన అధికారులు వచ్చేంతవరకు ఆందోళనకు విరమించమని రోడ్డుపైన ఆందోళన చేపట్టారు. జిల్లా స్థాయి అధికారులతో ఫోన్లో మాట్లాడి నెలరోజుల లోపల సమస్యను పరిష్కరిస్తామని జిల్లా స్థాయి అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరింప చేశారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు సమస్యలు త్వరగా పరిష్కరించాలని డిమాండ్ కూడా వినతిపత్రం మండల విద్యుత్ అధికారి జయకృష్ణకుకు వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించి ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ రైతులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విధేయత, విలువలు ప్రభావం చూపుతాయి

విశాలాంధ్ర -జేఎన్టీయూ ఏ: విద్యార్థుల కెరీర్ ఎదుగదలలో సాఫ్ట్ స్కిల్స్ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని బెంగళూరు ఎమిటి యూనివర్సిటీ డైరెక్టర్ డా. సునీల్ బి రావ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని పివికెకే డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్యూచర్ వర్క్ ఫోర్స్ పేరుతో ఒక రోజు సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా వై. మునికృష్ణ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థుల భవితకు జ్ఞానంతో పాటు విధేయత, విలువలు కూడా ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత పౌరుల ఉద్యోగ అభివృద్ధి, అవకాశాలును ఉపయోగ పడే మాస్ కమ్యూనికేషన్ జనరేషన్ టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చిందని అయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎం.ఎస్ కో ఆర్డినేటర్ వెంకట్ కుమార్, కేశవయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో కు సన్మానం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన చంద్రమౌళిని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అభినందనలు తెలియజేసి సన్మానించారు. మండలంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అలాగే మండలం యొక్క అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో మండల వైస్ ఎంపీపీ నరసింహులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, ఉరవకొండ వైసీపీ పట్టణ అధ్యక్షులు ఓబులేసు, వైఎస్ఆర్సిపి పార్టీ బీసీ సంఘం నాయకులు ఉల్లిగప్ప, ఆంజనేయులు, ముండాస్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైన లేదు

విశాలాంధ్ర - గుంతకల్లు : అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేయంగా జరిగేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ కర్ణాటకలో అప్పర్ బద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా కల్పించి శరవేగంగా నిర్మాణ పనులు చేపట్టేందుకు చూస్తుంది అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయలసీమ జిల్లాలకు తుంగభద్ర నీరు రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో అనంతపురం జిల్లాకు తుంగభద్ర నీరు రాకుండా ఎడారిగా మారే ప్రమాదం పొంచి ఉందన్నారు.ఎగువ భద్ర ప్రాజెక్టు పూర్తయితే కర్ణాటకలోని తుంగభద్ర శ్రీశైలం డ్యాములకు అదేవిధంగా అనంతపురం కర్నూలు కడప జిల్లాలకు ఏకైక నీటి ఆధారమైన హై లెవెల్ కెనాల్ హెచ్ ఎల్ సి అదేవిధంగా కేసీ కెనాల్ ఎండిపోయే పరిస్థితి దాపరిస్తుందని తెలిపారు.అప్పర్ బద్ర నిర్మిస్తే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇప్పటికైనా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు అన్ని పార్టీలతో కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వానికి ఒత్తిడి చేసి అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలబెట్టేందుకు దశలవారీగా ఉద్యమ పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు తలారి మస్తానప్ప ,బందా నవాజ్ ,జగన్నాథ్ ,హనుమంతు, ఆటో ఖాజా,టిఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సోమవారం అర్ధరాత్రి దారుణం చోటుచేసుకుంది. తాగుడుకు డబ్బులు ఇవ్వడం లేదని భార్య రంగమ్మపై భర్త సుంకన్న గొడ్డలి గూటం (కర్ర) తో దాడి చేశాడు. ఈ ఘటనపై ఆమె కొడుకు రామకృష్ణ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తీవ్ర గాయాలతో ఉన్న రంగమ్మను 108 అత్యవసర వాహనంలో ఉరవకొండకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రంగమ్మ మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా నిందితుడు సుంకన్న పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు తెలుస్తోంది.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 14, ఫిబ్రవరి 2023

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తికి 10లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: కొడవండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు రామిరెడ్డి ఈనెల 10వ తేదీ విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, జె.వి రమణ, ముదిగుబ్బ సీపీఐ నాయకులు, విద్యుత్ షాక్‌తో మృతిచెందిన రామిరెడ్డినివాసానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పెద్దయిన రామిరెడ్డి చనిపోవడంతో వారి కుటుంబం అనాథుల య్యారని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ముఖ్యంగా బ్యాంకులో గల అప్పులను ప్రభుత్వం బెషరతుగా మాఫీ చేసి మృతుడి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ముఖ్యంగా విద్యుత్ ద్వారా మరణించినందుకు విద్యుత్ డిపార్ట్మెంట్ నుండి నష్ట పరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సోమవారం తాహసిల్దార్ నాగేంద్ర కు, విద్యుత్ ఏ.యి, చంద్ర నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి.రమణ, జె.శ్రీరాములు రైతు సంఘంజిల్లా నాయకులు, ముదిగుబ్బ మండల సిపిఐ కార్యదర్శి లక్ష్మీనారాయణ టౌన్ కార్యదర్శి తిప్పయ్య, బాబు, బండల వెంకటేష్, కిష్టయ్య, మున్ ఆఫ్, గంగులప్పా, తదితర సీతయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్లో 1000మందికి అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పేదల యొక్క ఆకలి కేవలం టిడిపికే తెలుసునని, అన్నా క్యాంటీన్లను రద్దుచేసి పేదల ఆకలిని మరింత అధికం చేయడం వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి తగదని టిడిపి నాయకులు పురుషోత్తం గౌడ్, మి దతల యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల అన్నా క్యాంటీన్లో దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నాయకులు చేపట్టా దంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేటి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను రద్దుచేసి మందు షాపులు నిండుకుండలా దర్శనం ఇవ్వడం దారుణం అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం సాధిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ ని తిరిగి పునరుద్దిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతు, బోయ రవిచంద్ర, షీలా మూర్తి, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చేనేతలను విస్మరించిన వైసీపీ ప్రభుత్వం..... దేశంలోనే రెండవ స్థానంలో ఉన్న చేనేత పరిశ్రమలోని చేనేత కార్మికులను నేడు వైసిపి ప్రభుత్వం విస్మరించడం దారుణమని చేనేత విభాగం నాయకులు కాచర్ల కంచన్న, చారు గుండ్ల ఓబులేసు, షీలా మూర్తి, చట్టా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో చేనేత కార్మికులను విమర్శించడంతో ఆత్మహత్యలకు, ఆకలి చావులకు పాల్పడటం బాధాకరమన్నారు. టిడిపి హయాంలో చేనేత పరిశ్రమను ఎన్నో విధాలుగా ఆదుకున్న ఘనత టిడిపి దేనని తెలిపారు. మోడీ సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని, నేడు నేసిన చీరకు గిట్టుబాటు ధర లేకపోవడంతో చేనేత కార్మికులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు సంజీవులు, శ్రీనివాసులు, చెలిమి శివరాం తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని టేకులోడు, దేమకేతేపల్లి సచివాలయాలలో సోమవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన టేకు లోడు సచివాలయ సిబ్బందిని సమావేశపరిచి విజిటర్స్, ఎస్ డి జి సర్వే , ఆయుష్మాన్ భారత్, అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల రిజిష్టర్లను పరిశీలన చేశారు. ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారా లేదా ?, చేరవేస్తుంటే ప్రభుత్వ పథకాలు ప్రజల సద్వినియోగం చేసుకోవడం లేదంటూ ఆక్రోషంతో మాట్లాడారు. వచ్చాము, వెళ్ళాము కాకుండా ప్రజలకు సేవలందించాలని సచివాలయాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి సకాలంలో హాజరుకావాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిబ్బందిపై విరుచుకుపడ్డాడు. అదేవిధంగా దేమకేతేపల్లి సచివాలయం తనిఖీ చేసి గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను తెలియజేసి సచివాలయ సర్వీస్ పెంచాలన్నారు, ప్రజలను చైతన్యవంతులు చేసి, ప్రజా సమస్యల తీర్చి, సచివాలయం అభివృద్ధి బాటలో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్ కుమార్, అన్ని శాఖల అధికారులు సచివాలయ ఉద్యోగులు, సర్పంచ్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నందు సోమవారం తెలుగు నాడు

అంగన్వాడి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ లో పరిపాల నాధికారికి నాగరా జు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంగన్వాడీల డిమాండ్లు వేతన బకాయిలు చెల్లించి కనీస వేతనం 26,000 చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించి పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలి, ఫేస్ యాప్ ను రద్దు చేయాలి, మెనూ చార్జీలను పెంచడంతోపాటు పెండింగ్ టిఏ బిల్లులను విడుదల చేయాలి, సభలు ర్యాలీలు నిషేధిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవోను రద్దు చేయాలి, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు దూరం చేస్తున్న ఆదాయ పరిమితి నిబంధనను వెనక్కి తీసుకోవాలి, ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు పెంచి అంగన్వాడీలకు ఆరోగ్య బీమా కల్పించాలి, అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు, సుబ్బరత్నమ్మ, అనసూయమ్మ నాగమణి , లీలావతి , లలితమ్మ , రత్నమ్మ నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడు మృతి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణములోని కేతిరెడ్డి కాలనీకి చెందిన పామాల నారాయణస్వామి(47) అనే చేనేత కార్మికుడు ఆదివారం రాత్రి మరుగుదొడ్డికి వెళ్లే సమయంలో రైలు పట్టాలు దాటే సమయంలో ఓ రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న హిందూపురం జీఆర్పి.. ఎస్సై బాలాజీ నాయక్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్. ఎర్రి స్వామి, కానిస్టేబుల్ కృష్ణ సంఘటనా స్థలానికి సోమవారం ఉదయం చేరుకున్నారు. రైలు పట్టాల పక్కన చెంబు కూడా ఉండడంతో, చుట్టు పక్కన ఉన్న కాలనీవాసులు గుర్తుపట్టారు. తదుపరి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించి, సవ పరీక్ష అనంతరం, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. హిందూపురం జీఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అనుకోని విధంగా ప్రమాదవశాత్తు ఈ సంఘటన జరగడం కుటుంబంలో విషాదఛాయలు చాటుకున్నాయి. మృతునికి భార్య లక్ష్మీదేవి, ఐదు సంవత్సరాల పునీత్ అను కుమారుడు కూడా కలడు.ప్రభుత్వమే ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు, బంధుమిత్రులు కోరుతున్నారు.

కర్ణాటక మద్యం,పిడిఎస్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డు

ఇస్లాపురం నందు నివాసం ఉన్న రబ్బానీ , వెంకటేష్ ఇద్దరినీ అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి 10కేసులు హై వర్డ్స్ కర్ణాటక మద్యంను సీజ్ చేసి వారి ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడ మైనది. వీరు ఇరువురు గత కొంత కాలంగా కర్ణాటక నుండి మద్యాన్ని తెచ్చి అమ్ముతూ ఉంటారు. మాకు రాబడిన సమాచారం మేరకు వై జంక్షన్ నందు మహేంద్ర గూడ్స్ వాహనాన్ని సీజ్ చేసి 30 పాకెట్ల బియ్యాన్ని , వాహన డ్రైవర్ సందీప్ సొమందేపల్లి నీ వాహన యజమానిపై శాంతమ్మ పై కేసు నమోదు చేయడమైనది. వీరు బియ్యాన్ని అనంతపురం నుండి కర్ణాటక కి తరలిస్తు న్నారు. ఈ రేషన్ బియ్యాన్ని రెవెన్యూ ఉప తాహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమక్షంలో వారికి అప్పజెప్పినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ మండల పరిధిలోని గొంది పల్లి గ్రామ

పొలాలలో గత పది సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములలో వెంటనే 8వ విడత కింద సాగు పట్టాలు ఇవ్వాలని, కోరుతూ తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మాకు పెద్దల ఆస్తి కానీ, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన వారము కావున వెంటనే పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. తాహసిల్దార్ సువర్ణకు వినతి పత్రాన్ని సమర్పించారు.

ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ : అన్నక్యాంటీన్ వద్ద అన్నార్తుల ఆకలి తీర్చాలి అన్న

నందమూరి తారకరామారావు మార్గదర్శకత్వంతో జన్మనిచ్చిన జన్మభూమి కోసం పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద 5 రూపాయలకే రుచికర మైన భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహకా కార్యదర్శి సవితమ్మ. ఆమెతో పాటుగా వెంకట రమణ, అంజినేయుల, అంజినేయుల త్రివేంద్ర నాయుడు, నంజప్ప, బాబుల్ రెడ్డి,వాసుదేవరెడ్డి, చిన్నపోతన్న ప్రసాద్, అంజినాయక్,వీరచిన్న బుసప్పచంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే ఆస్తులపై నష్టం కలిగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : ధర్మవరం రైల్వే డివిజన్ పరిధిలో రైల్వే ఆస్తుల పై దాడి చేసి నష్టం కలిగిస్తే తీవ్రమైన చర్యలను తీసుకుంటామని రైల్వే ఆర్పిఎఫ్ సిఐ బోయ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ భారతీయ రైల్వే అధికారుల ఆదేశాల మేరకు ఇకనుంచి రైల్వే ఆస్తులపై ఎటువంటి దాడులు చేసిన ఉ పచించేది లేదని, రైల్వే చట్టం ప్రకారం కఠిన చర్యలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని తెలియజేశారు. రైల్వే స్టేషన్, ఇతర చోట్ల మైనర్ లేదా మేజర్ తప్పిపోతే నూతనంగా రైల్వే వారు ఏర్పాటు చేసిన భారతీయ వెబ్సైట్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ఐఆర్ కన్నా ముందు తప్పిపోయిన వారి గురించి ప్రాథమిక సమాచారాన్ని తొలత ఈ వెబ్సైట్లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఈ వెబ్సైట్లో తప్పిపోయిన వారి పూర్తి వివరాలు తెలియ పరచడం జరుగుతుందన్నారు. ఇటీవలే టెక్నాలజీతో వందే భారత్ రైలుపై దాడులు జరిగిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ, భారత ప్రభుత్వం ఇటీవలే సీరియస్ గా విషయాన్ని తీసుకుందని, పరిణామాలు కఠినంగా ఉంటాయని తెలియజేశారు. ఈ భారతీయ వెబ్ సైట్ లోని పలు విషయాలను మా పరిధిలోని గ్రామ ప్రజలకు పూర్తి దశలో అవగాహన కల్పించి, రైల్వే ఆస్తులకు చట్ట భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. ట్రాకులపై రాళ్లు, కట్టెలు ఉంచుట, రాళ్లతో దాడులు చేయుట పూర్తి చట్ట విరుద్ధమని తెలిపారు. దీనివల్ల ప్రయాణికులకు కూడా తీవ్ర గాయాలు అయ్యే అవకాశం ఉంటుందని వారు తెలియజేశారు. కొంతమంది యువకులు, మద్యానికి బానిసైన వారు సరదాగా తీసుకొని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి వారికి కఠిన శిక్షలు దాదాపు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందన్నారు. రైల్వే ఆస్తులను కాపాడటంలో తాము ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, వారి సహాయ సహకారాలను తీసుకుంటామని తెలిపారు. రైల్వే ఆస్తులను కాపాడటంలో, రైళ్లకు, రైళ్లలో ప్రయాణం చేసే ప్రయాణికులకు, పూర్తి భద్రతను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని తెలిపారు. రైల్వే ఆస్తులపై లేదా దాడులను సరదాగా తీసుకుంటే, జీవితం అంధకారమవుతుందని తెలిపారు. కావున రైలు ఆస్తులను కాపాడటం ప్రజలకు కూడా బాధ్యత కలదని వారు గుర్తు చేశారు.

బాల్య వివాహాలపై తల్లిదండ్రులను చైతన్య పరచాలి

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం ద్వారా ఎప్పుడు పోయే దుష్పరిణామాలను తెలియజేసి చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహసీల్దార్ హసీనాసుల్తానా, సిడిపిఓ నాగ మల్లేశ్వరి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక శ్రీశక్తి భవనంలో ఏర్పాటు చేసిన చైల్డ్ అడ్వైజరి కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీకి ఛైర్మెన్ గా తహసీల్దార్, కన్వీనర్ గా ఎంపీడీఓ, కో-కన్వీనర్ గా ఆసుపత్రి సూపర్ డెంట్ ఇతర మండల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని, గ్రామ కమిటీలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి వర్కర్లు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కమిటీని మూడు నెలలు ఒకసారి సమావేశమై బాల్య వివాహల నియంత్రనా పై చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలియజేసారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతంలోనూ కమిటీ సభ్యులు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి తల్లిదండ్రుల్లో మరియు ప్రజల్లో బాల్య వివాహాల గురించి చైతన్యం తీసుకువచ్చి వారికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు నియంత్రణకు ఏ విధంగా చర్య తీసుకోవాలి అన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా చాలా గ్రామాల్లో బాలికల వయసు 18 సంవత్సరాలు

నిండకుండానే పెళ్లిళ్లు చేసి వారిని మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీని మూలంగా భార్యాభర్తల మధ్య ఏర్పడుతున్న చిన్న చిన్న సమస్యల్ని పరిష్కరించలేకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనాన్ని కూడా ఈ సందర్భంగా చర్చించారు. కావున ఇలాంటి బాల్య వివాహాలు అరికట్టగలిగితే ఆ కుటుంబం ఎంతో ఆనందంగా జీవించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆరాధ్య, ఎంఈఓ శ్రీధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ, చైల్డ్ అడ్వైజర్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, కృష్ణమాచారి, కేజీబీఓ ఎస్ఓ మునివర్ధన్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పోలీస్ పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను

తక్షణమే పరిష్కరించాలని ఎస్పి రాహుల్ దేవ్ సింగ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమ ంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి 23 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. ఎక్కువగా కుటుంబ కలహాలు అదనపు కట్నం కోసం భర్త అత్తారింటి వేధింపులు, రస్తా వివాదాలు, ఉద్యోగ మోసాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు తదితర సమస్యలపై ఎస్పి సావధానంగా విన్నారు, సంబంధిత పోలీస్ సర్కిల్, డిఎస్పి లకు ఫోన్లో త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఫిర్యాదుదారులకు తగిన న్యాయం చేసినప్పుడే పోలీస్ శాఖ పై నమ్మకం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామకృష్ణ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి,సిఐ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని దుర్గా నగర్ లో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు 5 రోజులు పాటు శీతల దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ,భక్తాదులు,దాతలు,వార్డు ప్రజల నడుమ విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సాకే చిన్నకృష్ణ, బెస్త రామకృష్ణ, రామాంజనే యులు, గౌరవం రాము, లక్ష్మీనారాయణ, బెస్త రామాంజనేయులు సోమవారం పేరుపేరునా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఆలయ మహోత్సవ వేడుకలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా, ఆర్థికంగా, స్వచ్ఛందంగా వచ్చిన వాలంటీర్లకు, దుర్గా నగర్ ప్రజలకు, కుటుంబ సభ్యులు తదితరులు చేసిన సేవలను మరువలేమని, ముమ్ముందు జరగబోయే కార్యక్రమాలు కూడా ఇదే సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

దుర్వాసన నుండి ప్రజలకు విముక్తి కల్పించండి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని మనేసముద్రం గ్రామం నందు సర్వేనెంబర్ ఏరియాలో మున్సిపాలిటీ అధికారులు చెత్త సేకరణ (డంపింగ్ యార్డ్) ఏర్పాటు చేశారు. ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ నందు, చెత్తను కుప్పలు కుప్పలుగా వేయడం వలన, చెత్తాచెదారాల్లో పందులు ఎక్కువగా సంచరిస్తున్నాయి. కుళ్లిపోయిన చెత్తతో ఆ ప్రదేశం అంతా దుర్వాసనతో ఈగలు, పందులు ఉండడం వలన చుట్టుపక్కల ఉన్నటువంటి వ్యవసాయ పంటలు నష్టం వాటిల్లుతున్నాయి. అక్కడున్న డంపింగ్ యార్డు దిబ్బలకు కొంతమంది నిప్పు పెడుతున్నారు. దాదాపు పది రోజుల నుండి ఈ దుర్వాసన తోపాటు పొగకు అక్కడున్న ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ విషయంలో న్యాయం చేయమని మానేసముద్రం, మలుగూరు, పెద్దగుడ్డం ప్రజలు పి.శంకర్, వైసిపి. కె. రవీంద్ర రెడ్డి తోపాటు వ్యవసాయ రైతులు కోరుతున్నారు.

పట్టాదారు పుస్తకాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక తాహసిల్దార్ కార్యాలయం

ఎదుట సోమవారం కోగిర కంబాలపల్లి శాపురం గ్రామానికి చెందిన భూముల నిరుపేదలు గత కొన్ని సంవత్సరాలుగా భూములను పంటల పెట్టి సాగు చేసుకుంటున్న మాకు పట్టాదా పాస్ పుస్తకాలు మంజూరు చేయలేదని, వెంటనే మంజూరు చేయాలని ధర్నా చేపట్టారు. అనంతరం తాహసిల్దార్ అనంత చారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సారాంశం ప్రకారం కోగిర కంబాలపల్లి షాపురం గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కూలీలు సర్వేనెంబర్ 666,667,668,669, దాదా 500 ఎకరాలు గత 12 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వం పట్టా పట్టాలు మంజూరు చేస్తుందని, ఆశలు పెట్టుకున్నామని,అధికారులు భూములను పరిశీలించి అసైన్మెంట్ చేసి మాకు పట్టాదారు పాస్‌బుక్ కాదు మంజూరు చేసి మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం కోరారు. వెంకట్ రాముడు, నారాయణప్ప, ఆదినారాయణ, బాలకృష్ణ నాయక్,గంగాధర్, పెద్దఎత్తున వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర - చెన్నే కొత్తపల్లి : మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి

విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కేటాయించాలని సోమవారం వాల్మీకి సోదరులు తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వాల్మీకి సోదరులు మాట్లాడుతూ తమ మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకో కోవాలని అనుకున్నామన్నారు. ఇంతవరకు తనకు ఏ ప్రభుత్వం కూడా వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించలేదని, ఇకనైనా తమరు దయవుంచి విగ్రహం ఏర్పాటు చేసుకొని ఎందుకు స్థలాన్ని కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశామన్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరారు.

జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - అగళి : జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫేర్ లో స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 9 వ తరగతి విద్యార్థి పి యశ్వంత్ ద్వితీయ స్థానం లో గెలుపొంది ప్రశంస పత్రాన్ని అందుకోన్నాడు. సత్యసాయి జిల్లా కేంద్రంలో సోమవారం మంగళకర పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్ లో ఏకో ఫ్రెండ్లీ మెటీరియల్ అనే ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారు. ప్రతిభ కనపరచిన యశ్వంత్ ద్వితీయ స్థానం సాధించి డిఇఓ మీనాక్షి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సైన్స్ ఫేర్‌లో పాల్గొనడానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వై చక్రధారి, పాఠశాల ఉపాధ్యాయులు యశ్వంత్‌కు అభినందనలు తెలిపారు.

అనుమతి లేని కళాశాలపై చర్యలు గైకొనండి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని సత్య కృప మహిళా డిగ్రీ

కళాశాల యాజమాన్యం ప్రాక్టికల్స్ ల్యాబ్ ఫీజులు పేరుతో వేలాది రూపాయలు విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారని, అదేవిధంగా ప్రైవేట్ కాంప్లెక్స్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా కళాశాల నడుపుతున్న ఆ యాజమాన్యంపై వెంటనే చర్యలు గైకొనాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ పేర్కొన్నారు. తదుపరి ఆర్డీవో కార్యాలయంలోని డిఏఓ కతిజున్ కుబ్రా కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు సోమవారం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా విద్యార్థుల నుండి అధిక డబ్బులు వసూలు చేయడం దారుణం అన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వలేకపోవడం పద్ధతి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు జయవర్ధన్, కుమార్, చంద్ర, పవన్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: కర్నూలు జిల్లా డోన్ లో దామోదర్ అనే

న్యాయవాదిపై దాడి చేయడం సమంజసం కాదని, దాడి చేసిన వారిని వెంటనే శిక్షించి, కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మవరం కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు.. సురేష్ చౌదరి, ఉపాధ్యక్షులు.. సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ.. దస్తగిరి సా బ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు సమావేశం అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాదిపై దాడి చేయడం హేయమైన చర్య అని, ముమ్ముందు ఇలాంటివి పునరావతం కాకుండా, ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా సోమవారం కోర్టు విధుల నుండి బహిష్కరణ చేస్తున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- అమడగూరు: సోమవారం నుండి గుత్తి సమీపంలో ఉన్న సేవా ఘాడ్ నందు 13,14,15 తేదీలో జరుగునటువంటి గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని భారతదేశంలోని ఉన్న గిరిజలను ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని గిరిజన సంఘం నాయకులు ఆమడగూరు పైలెట్ పి.భాస్కర్ నాయక్ తెలియజేశారు.

రుద్రపాధ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక రోద్దంధపెన్నా నది ఒడ్డున వెలసిన రుద్ర పాద ఆశ్రమంలో మాఘమాసం పురస్కరించుకొని సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి ఆశ్రమపీఠాధిపతి అర్చకులు అయినా కుమారస్వామి ఆధ్వర్యంలో శివపార్వతులకు అభిషే కాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఆశ్రమంలో ప్రతి సోమవారం మరియు ప్రతి పౌర్ణమికి అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించి ఈరోజు అన్నదాన కార్యక్రమంపా ప్రారంభించామని తెలియజేశారు. మొదటగా అన్నదాన కార్యక్రమం స్వర్గీయ నేసే మునెప్ప కుమారుడు శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్, నెట్టెం రామాంజనే యులు, బాల నాయుడు, జై వెంకటేశ, లింగప్ప, రాజా, రమేష్, జయ, రామంజి, జై గోవిందప్ప, ఉమా శంకర్, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర - రొద్దం : మండల పరిధి శేషాపురం గ్రామం ప్రాంతంలో

కంపంచెట్లలో సోమవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై నాగ స్వామి సిబ్బందితో దాడి చేసి ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 14690 రూపాయలు రెండు మోటార్ బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు జరిగింది.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని సంతేబిదనూరు, గోళ్ళాపురం గ్రామాల ఎం పి యు పి. పాఠశాలల యందు ఆయుర్వేద వైద్యాధికారిని వై. అనురాధ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పై అవగాహన నిర్వహించి, విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు కొన్ని యోగాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. గోవిందప్ప, ఈ. సోమశేఖర్, యోగ శిక్షకులు సూర్య కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్: మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నేడు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశపు భవనం యందుఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన జరుగునని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సమస్యలు దృష్టికి తీసుకు రావాలని ఎంపీడీఓ శకుంతల ఒక ప్రకటనలో తెలిపారు.